1. ఒక వ్యక్తి ఒక గుర్రాన్ని మరియు బండిని కొని, గుర్రాన్ని 10శాతం నష్టానికీ, బండిని 20శాతం లాభానికి అమ్మితే అతనికి ఎటువంటి నష్టములేదు. అదే గుర్రాన్ని 5శాతం నష్టానికి మరియు బండిని 5శాతం లాభానికి అమ్మినట్లయితే అతనికి రూ.10/- నష్టము వచ్చిందంటే అతను గుర్రాన్ని రూ॥...............మరియు బండిని రూ॥.........కొన్నాడన్నమాట.

   (ఎ) 200,400 (బి) 400,200 (సి) 150,300 (డి) 300, 150

2. ఒక కాంట్రాక్టర్ ఒక పనిని 150 రోజులలో పూర్తి చేయుటకు ఒప్పందం కుదుర్చుకుని, 75మందిని పనిలో నియమించి, ప్రతీ వారిచే రోజుకు 8 గంటలు చొప్పున పనిచేయించాడు. 90 రోజులు గడిచిన తరువాత, పూర్తి పనిలో 2/7వ భాగం మాత్రమే పూర్తి అయినట్లైతే అతను మిగిలిన పనిని పూర్తిచేయించడానికి, ప్రతీ వారిచే రోజుకు 10గం॥ పనిచేయించే విధంగా ఇంకను ఎంతమందిని నియమించాలి?

   (ఎ) 150 (బి)225 (సి) 300 (డి)255

3. ఆంగ్లభాష అక్షర వర్ణక్రమములో B నుండి ప్రతీ ఒక అక్షరం వదిలి ఒక అక్షరమును చిన్న అక్షరములుగా మరియు మిగిలిన అక్షరములను పెద్ద అక్షరములతో రాసినట్లైతే "September" అను నెలను ఏ విధంగా వ్రాయవచ్చును?

   (ఎ) SEPtEMbEr (బి) SEpTEMbEr (సి) SeptembeR (డి) SEptEMbEr

4. ఒక ఘనము క్రింది విధముగా ఉన్నట్లైతే




   క్రింది వానిలో ఏ జంట ఎదురెదురు ముఖములపై ఉండు సంఖ్యలను సూచించదు?

   (ఎ)6,5 (బి)4,1 (సి)1,3 (డి)4,2

5. ఒక గంట ప్రతీ 12 నిమిషాలకి, రెండవ గంట ప్రతీ 15 నిమిషాలకి మరియు మూడవ గంట ప్రతీ 32 నిమిషాలకీ మ్రోగుతుంటాయి. ఉదయం 8గం॥ (8 AM)కు అన్నీ కలిసి ఒకేసారి మ్రోగినట్లైతే తిరిగి అవి మళ్ళీ ఎప్పుడు కలిసి మ్రోగుతాయి?

   (ఎ) మధ్యాహ్నం 12గం॥ (బి)మధ్యాహ్నం 2గం॥ (సి) మధ్యాహ్నం 4గం॥ (డి) సాయంత్రం 6గం॥

6. ఇద్దరు వ్యక్తులు X మరియు Y,P అనే ప్రదేశం నుండి Q అనే ప్రదేశానికి ప్రయాణించాలనుకున్నారు. X వద్ద ఉన్న రూ.12/-, ఇద్దరికి బస్సు టిక్కెట్లు కొనడానికి అయ్యే ధరలో 96శాతం మాత్రమే మరియు Y తన వద్ద ఉన్న ఒక్క రూపాయిని X కు ఇచ్చి వేసిన సందర్భంలో క్రింది వాటిలో ఏది సత్య ప్రవచనం?

   (ఎ) ఇప్పుడు X వద్ద 2 టిక్కెట్లు కొనడానికి సరిపడా మాత్రమే డబ్బు ఉండును

   (బి) రెండు టిక్కెట్లు కొన్న తరువాత X వద్ద ఇంకనూ 50పైసలు ఉండును

   (సి) రెండు టిక్కెట్లు కొన్న తరువాత X వద్ద ఇంకనూ 75పైసలు ఉండును

   (డి) రెండు టిక్కెట్లు కొనడానికి ఇంకను X కి 50పైసలు అవసరము

7. ఒకే ఆకారము మరియు పరిమాణం కలిగి ఉండే రెండు గ్లాసులలో వరు సగా 1/3 వంతు మరియు 1/4 వంతు పాలు ఉన్నవి. వాటిలోని మిగతా భాగాన్ని నీళ్ళతో నింపి రెండింటిని ఒక పాత్రలో కలిపినట్లయితే, పాత్రలోని నీళ్ళు పాల నిష్పత్తి ఎంత?

(ఎ) 7:17 (బి) 7:13 (సి) 17:3 (డి) 17:7

8. బస్సులో ప్రయాణించే వారిలో, 6గురు తెలుగు, 15మంది హింది మరియు 6గురు ఆంగ్లము మాట్లాడగలరు. ఆ బస్సులో ఎవరూ ఏ ఇతర భాష మాట్లాడలేరు. అందులో ఇద్దరు రెండు భాషలు మాత్రమే మాట్లాడతారు మరియు ఒకరు మూడు భాషలను మాట్లాడి గలిగినట్లైతే బస్సులో ఎంత మంది వ్యక్తులు కలరు?

(ఎ) 24 (బి) 26 (సి) 25 (డి) 23

9. క్రింది ఇచ్చిన సంఖ్యల్లో, మొదటి వరుసలోని సంఖ్యకు తదనుగుణంగా ఇచ్చిన రెండవ వరుసలోని సంఖ్యకు సంబంధం ఉన్నట్లైతే---గుర్తు వద్ద ఉండవలసిన సంఖ్య ఎంత?

| | | | | | |
|---|---|---|---|---|---|
| 3 | 8 | 10 | 2 | --- | 1 |
| 6 | 56 | 90 | 2 | 20 | 0 |

(ఎ) 4 (బి)5 (సి) 6 (డి) 7

10. రెండు నగరాలు P మరియు Q ల మధ్యదూరం 300 కి॥మీ. ఒక వాహనం P నుండి Q కు 40 కి॥మీ/గం వేగంతో వెళ్ళి తిరిగి P కు 60కి॥మీ/గం వేగంతో చేరుకొన్నట్లైతే, ఆ వాహనము యొక్క సరాసరి వేగము గంటకు ఎంత?

(ఎ) 55 (బి) 52 (సి) 50 (డి)48

11. P,Q,R మరియు S అనే నలుగురు వ్యక్తులు ఉండే ఒక సమూహంలో రెండు వివాహిత జంటలు ఉన్నవి. సమూహంలోని ఇద్దరు స్త్రీలు వారి భర్తల కన్నా పొట్టిగా ఉంటారు. P అనే వ్యక్తి సమూహంలో అందరి కన్నా పొడవు. R అనే వ్యక్తి Q కన్నా పొడవు మరియు S, Q యొక్క సోదరుడు. ఈ సందర్భంలో క్రింది వాటిలో ఏది అసత్యం?

(ఎ) నలుగురు మధ్య బంధుత్వం ఉంది

(బి) Q అందరి కన్నా పొట్టి

(సి) R, S కన్నా పొడవు

(డి) P, Q యొక్క భర్త

12. 5 పనులను చేయుటకు 5గురు వ్యక్తులు గలరు. మొదటి పనిని మొదటి వ్యక్తి లేక రెండవ వ్యక్తి చేయకూడదు. రెండవ పనిని తప్పనిసరిగా మూడవ వ్యక్తి లేక నాల్గవ వ్యక్తి చేయవలెను. ప్రతీ వ్యక్తికి ఒక పనిని నియమించిన ఎడల ఎన్ని విధాలుగా ఆ పనులను ఆ వ్యక్తులను నియమించవచ్చు?

(ఎ) 12 (బి) 24 (సి) 48 (డి) 120

www.eenadupratibha.net

13. ఒక పోటీ పరీక్షలో 60శాతం బాలురు మరియు 40శాతం బాలికలు కలరు. బాలురులో 70శాతం మరియు బాలికల్లో 75శాతం మొదటి అర్హత పరీక్షలో ఉత్తీర్ణులై తుది పరీక్షకు ఎంపికయినారు. వారిలో 80శాతం బాలురు మరియు 70శాతం బాలికలు తుది పరీక్షలో ఉత్తీర్ణులైతే, కింది వానిలో ఏది సత్య ప్రవచనం?

(ఎ) ఉత్తీర్ణత శాతం బాలికల్లో అధికం.

(బి) మొత్తం ఉత్తీర్ణత శాతం 50శాతం కంటె తక్కువ

(సి) బాలురు కన్నా ఎక్కువ బాలికలు ఉత్తీర్ణులైరి

(డి) బాలికలు కన్నా ఎక్కువ బాలురు ఉత్తీర్ణులైరి.

14. ఒక వ్యక్తి 5 జతల నల్లరంగు మేజోళ్ళ మరియు కొన్ని జతల గోధుమరంగు మేజోళ్ళు కొన్నాడు. నల్లమేజోళ్ళ జత ఖరీదు ఒక గోధమరంగు జతకు మూడు రెట్లు ఎక్కువ. బిల్లు చేయు సమయంలో గుమస్తా, నల్లరంగు మరియు గోధుమరంగు మేజోళ్ళ జతల సంఖ్యలను ఒక దానికి బదులు ఒకటి మార్చడం వల్ల మొత్తం ధర 100శాతం పెరిగినట్లైతే అతను ఎన్ని జతల గోధుమ రంగు మేజోళ్ళు కొన్నాడు?

(ఎ) 10 (బి) 15 (సి) 25 (డి) 35

15. ఒక ఘనం యొక్క 6 ముఖములకు ఎర్ర రంగు పూసి తరువాత దానిని 27 సమానమైన చిన్న ఘనాలుగా చేసిన సందర్భంలో, క్రింది వాటిలో ఏది అసత్య ప్రవచనము?

(ఎ) ఏ ముఖముకు ఎర్రరంగు లేని ఘనము ఒకటే ఉండును.

(బి) రెండుముఖాలు ఎర్రరంగు ఉన్న ఘనాల సంఖ్య, మూడు ముఖాలు ఎర్ర రంగుగా గల ఘనాలసంఖ్యకు రెట్టింపు.

(సి) రెండు ముఖాలు ఎర్ర రంగు గల ఘనాల సంఖ్య, ఒక ముఖము మాత్రమే ఎర్రరంగు గల ఘనాల సంఖ్యకు రెట్టింపు

(డి) కనీసం ఒక ముఖము ఎర్రరంగు గల ఘనాల సంఖ్య 26

16. ఆరు గ్రామాలు P,Q,R,S,T మరియు U ఈ విధంగా ఉన్నవి. U అనేది 1 కి॥మీ దూరంలో S అనే గ్రామానికి పడమరవైపు కలదు, Q అనేది 1కి॥మీ దూరంలో Tకి తూర్పుగా కలదు, P అనేది 2 కి॥మీ దూరంలో Tకి ఉత్తరంగాను, R గ్రామం 1కి॥మీ Pకి తూర్పుగాను మరియు S అనేది 1 కి॥మీ దూరంలో Pకు దక్షిణంగా కలవు. అయితే వీటిలో ఏ గ్రామాలు ఒకే వరుసలో ఉండును?

(ఎ)P,S,T (బి)Q,S,U (సి)R,T,U (డి) P,T,U

17. నలుగురు వ్యక్తులు ఒక లక్ష్యాన్ని తూటాలతో 7,8,9 మరియు 12 సెకండ్లు వ్యవధిలో వరుసగా పేల్చినట్లైతే, ఒక గంట సమయంలో ఎన్నిసార్లు ఆ నలుగురు కలిసి లక్ష్యాన్ని పేల్చగలరు?

(ఎ) 12 (10)9 (సి)8 (డి) 7

www.eenadupratibha.net

18. రెండు కార్లు, 240 కి॥మీ. దూరం కల్గిన రెండు ప్రదేశాలు X మరియు మధ్య Y ఎదురెదురుగా ఉదయం 7:45కి (7:45 AM) ప్రయాణం మొదలు పెట్టినవి. మొదటి కారు యొక్క వేగం గంటకు 50 కి॥మీ॥ రెండవ కారు యొక్క వేగం గంటకు 30 కి॥మీ అయినచో క్రింది వాటిలో ఏది సత్యం?

(ఎ) ఆ కార్లు కలుసుకోవడానికి ఒకటి 140 కి॥మీ. మరియు మరొకటి 100కి॥మీ ప్రయాణం చేయాలి.

(బి) రెండు కార్లు ఒక దానిని ఒకటి ఉదయం 10:45లకు కలుసుకొనును.

(సి) ఆ కార్లు కలుసుకోవడానికి ఒకటి 145 కి॥మీ మరియు రెండవది 95కి॥మీ ప్రయాణం చేయాలి.

(డి) రెండు కార్లు ఒక దానిని ఒకటి ఉదయం 11.45లకు కలుసుకొనుము.

19. ఇచ్చిన శ్రేణిలో, తరువాత వచ్చే సంఖ్య ఎంత?

5,9,16,29,54.....

(ఎ) 72 (బి)89 (సి)103 డి)112

20. 30రోజులుగల ఒక నెలలో, మూడవ సోమవారం 17వ తేదీ అయితే క్రింది వారాల్లో ఏది ఆ నెలలో 5సార్లు వచ్చును?

(ఎ) సోమవారం (బి)మంగళవారం (సి) గురువారం (డి)శనివారం

21. ఆరుగురు వ్యక్తులు P,Q,R,S,T మరియు Uలు వృత్తాకారంగా నిలబడినారు. Uకి Rకి మధ్య మరియు Q; Tకి Sకి మధ్య Pమరియు S కి కుడివైపు U ఉండినట్లైతే, Pకి Uకి మధ్య ఎవరు ఉండును?

(ఎ) T (బి)S (సి)R డి)Q

22. ఒక వ్యక్తి గంటకు 30 కి॥మీ వేగంతో నడిచినట్లయితే తన గమ్యాన్ని ఒక గంట ముందు చేరుతాడు. అదే వ్యక్తి గంటకు 20 కి॥మీ వేగంతో నడిస్తే, గమ్యాన్ని ఒక గంట ఆలస్యంగా చేరినట్లైతే అతను ఎంత వేగంతో నడిస్తే, గమ్యాన్ని ఖచ్చితమైన సమయానికి చేరతాడు? మరియు, అతడు ఎంత దూరం నడిస్తే గమ్యాన్ని చేరతాడు?

(ఎ) 24కి॥మీ॥/గం, 120 కి॥మీ (బి) 25 కి॥మీ/గం, 120 కి॥మీ

(సి) 24 కి॥మీ/గం, 100 కి॥మీ (డి0 25 కి॥మీ/గం, 100 కి॥మీ

23. ఒక వ్యక్తి Pవద్ద మొదలుపెట్టి, 4 కి॥మీ ఉత్తరం వైపు ప్రయాణించి, తన కుడివైపు తిరిగి 3 కి॥మీ ప్రయాణించి, పిదప దక్షిణం వైపు తిరిగి 12 కి॥మీ ప్రయాణించి చివరకు తన కుడివైపు తిరిగి 9కి॥మీ ప్రయాణించి Q ని చేరుకొన్నాడు. ఐతే P,Q మధ్య ఉండు దూరం ఎంత? మరియు ఏ దిశలో ప్రయాణించిన ఎడల Q నుండి P కి చేరుతాడు?

(ఎ) 14కి॥మీ, నైరుతి (బి) 14 కి॥మీ, ఈశాన్యం

(సి) 10 కి॥మీ, నైరుతి (డి) 10 కి॥మీ, ఈశాన్యం

www.eenadupratibha.net

24. రాధ, గీత మరియు రేవతి ఒక విహారానికి వెళ్ళినారు. కొన్ని రోజుల తరువాత వారు ఏ రోజున, ఏ తేదీన ఏ నెలలో విహారానికి వెళ్ళినారో మర్చిపోయినారు. రాధ : గురువారం మే 8 వెళ్ళినట్లు, గీత గురువారం, మే 10న వెళ్ళినట్లు మరియు రేవతి శుక్రవారం, జూన్ 8 వెళ్ళినట్లుగా చెప్పినారు. వీరిలో ఒక్కరు మూడు విషయాలను తప్పుగాను, మిగిలిన వారిలో ఒకరు, ఒక విషయం తప్పుగాను మరొకరు రెండు విషయాలను తప్పుగాను చెప్పారు. ఏప్రిల్ 1వ తేదీ మంగళవారం అయితే వారు వెళ్ళిన వారం, తేది, నెల ఏమవుతాయి?

(ఎ) ఆదివారం, 8 జూన్ (బి) శనివారం, 10 మే

(సి) గురువారం, 8 మే (డి) మంగళవారం, 8 జూన్

25. ఒక గడియారం 4గం॥ 20 ని॥ సమయాన్ని సూచిస్తున్నప్పుడు గంటల ముళ్ళ మరియు నిమిషాల ముళ్ళుకు మధ్య ఉండు అల్పకోణం ఎంత?

(ఎ) $20^0$ (బి) $15^0$ (సి) $10^0$ (డి) $0^0$

దిశ 26-28 : క్రింది ఇచ్చిన సమాచారాన్ని ఉపయోగించి, 28,29,30 ప్రశ్నలకు సమాధానములు ఇవ్వవలెను. 3,600 విద్యార్థులు ఉన్న కళాశాలలో, 46శాతం ఆర్ట్స్ విద్యార్థులు, 28శాతం సైన్సు విద్యార్థులు మరియు 26శాతం ఇంజనీరింగ్ విద్యార్థులు కలరు. మొత్తం విద్యార్థులలో 60శాతం పురుషులు మిగిలిన వారు స్త్రీలు. వివిధ విభాగాలలోని విద్యార్థులను పురుష మరియు స్త్రీ లుగా వేరుచేసి వారియొక్క శాతములు క్రింది ఇచ్చిన పట్టికలో వివరించిబడినది:

| విభాగం | పురుషులు | స్త్రీలు |
|---|---|---|
| ఆర్ట్స్ | 50శాతం | 2a శాతం |
| సైన్సు | 20శాతం | b శాతం |
| ఇంజనీరింగ్ | 30శాతం | aశాతం |

పైన ఇవ్వబడిన పట్టికలో 'a' మరియు 'b' లు ధనాత్మక వాస్తవ సంఖ్యలు మరియు 2a అనునది 2మరియు aల లబ్ధం.

26. ఇంజనీరింగ్ విభాగంలోని పురుష/స్త్రీ విద్యార్థుల యొక్క నిష్పత్తి ఎంత?

(ఎ) 9:4 (బి) 2:1 (సి) 5:3 డి) 4:3

27. ఆర్ట్స్ విభాగంలోని స్త్రీ విద్యార్థుల సంఖ్యకు మరియుసైన్స్ విభాగంలోని స్త్రీ విద్యార్థుల సంఖ్యకు మధ్య ఉన్న వ్యత్యాసం ఎంత?

(ఎ) 144 (బి) 216 (సి) 288 (డి)0

28. సైన్స్ విభాగంలోని పురుష మరియు స్త్రీ విద్యార్థుల సంఖ్యలోని వ్యత్యాసం ఎంత?

(ఎ) 136 (బి)144 (సి)148 (డి)152

www.eenadupratibha.net

ఈ క్రింది వ్యాసము చదివి 29 నుంచి 32వరకు ప్రశ్నలకు దాని జవాబులు గుర్తించండి:

పరిపాలనలో రాజకీయ జోక్యానికి సంబంధించిన నిజాలను జాగ్రత్తగాపరిశీలిస్తే ఇది ఏకమార్గ విధానంగా కనబడదు. అధికార దాహంగల, అవినీతి రాజకీయ నాయకులు మరియు అవకాశ వాదులైన ప్రభుత్వ అధికారుల మధ్య తరచుగా సంబంధాలు ఉంటున్నాయి. అనేకమంది, కేవలం రాజకీయనాయకులకు తలవంచడానికి ఆతృత చూపిస్తున్నారు. తరువాత తమకు అవసరమైన ప్రభుత్వ అధికారులు ప్రత్యుపకారాన్ని, సహాయాన్ని పొందుతున్నారు. కనుక కొన్ని సందర్భాలలో ఈ ప్రజాసేవకులకు ప్రవృత్తి తమలోని లోపాలను కప్పిపుచ్చుకోవడానికి తమకు అనుకూలంగా ఇతరులను నిందింటానికి పనికి వస్తుంది. అప్పుడప్పుడు పదవీ విరమణ చేసిన కొందరు ప్రభుత్వ అధికారులు తమ జ్ఞాపకాలలో తమ కాలంనాటి పరిపాలనలో అద్భుతాలు జరిగినట్లుగా చిత్రీకరిస్తుంటాయి. రాజకీయ జోక్యం అధికంగా లేకపోయినట్లయితే ఫలితాలు మరింత అద్భుతంగా ఉండేవని అంటుంటారు. తనను తాను నాయకుడుగా ఊహించేవారు, తన అపజయాలకువాటి రాజకీయ జోక్యమే కాకుండా, మూర్ఖులు అవినీతిపరులయిన నాటి సాటి ఉద్యోగులు కూడా కారణంగా చూపుతుంటారు. తమ సేవా కాలంలో తమ సేవతో సంతృప్తి పొందే వైఖరిని అలవరచుకున్నారు. మనమొత్తం పరిపాలనా పద్ధతుల్లో ప్రజాశ్రేయస్సుకంటే స్వీయపరిరక్షణే ప్రోత్సాహించబడింది.

దీనికి ఒక్కసారిగా మరియు త్వరగా సమర్ధవంతమైన పరిష్కారం అవసరం. ఈ ప్రభుత్వాధికారులకు అతిగా ఇచ్చే రక్షణ తప్పనిసరిగా తొలగించాలి. ఈరోజుల్లో తప్పు చేసిన ప్రభుత్వ అధికారులను తొలగించడం అంత తేలిక కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నతాధికారులు వీరిని కేవలం ఒక ఉద్యోగాన్నుండి మరో ఉద్యోగానికి మాత్రమే బదిలీ చేయగలరు. క్రమశిక్షణ చర్య తీసుకొనే నియమాలు మిక్కిలి సంక్లిష్టమైనవి. ఎందుకంటే ఈ తప్పిదాలు చేసిన ప్రజాసేవకులకి చివరలో ఉద్యోగ విరమణ సందర్భంలో క్రమశిక్షణ చర్య తీసుకున్న కాలంతో కలిపి పూర్తి వేతనం చెల్లించడం జరుగుతుంది. ఆ విధంగా ఆ సమయం అతడికి వేతనంతో కూడిన శెలవుగా మారుతుంది. దీని ఫలితం పరిపాలన చట్టబద్ధమైన దవుతుందే కాని ఫలితాలు రాబట్టుకొనేది కావడం లేదు. కొద్దిగానైనా పనిచేసే అధికారిపైన చర్య ఉంటున్నదే కానీ, ఫలితాన్నివ్వని, పనిచేయని అధికారిపైన ఎలాంటి చర్య ఉండడం లేదు. దేశం కనుక ఫలిత ఆధారిత విధానం అమలు చేయాలనుకుంటే ఒకని ఉద్యోగ నిర్వహణకు, దానిలో కొనసాగటానికి గల అర్హతను సంబంధం కల్పించాలి.

29. రచయిత ప్రకారం, తమ జ్ఞాపకాలను వ్రాసే ప్రజాసేవకులు ఉద్యోగ విరమణ తరువాత

ఎ) ఇతరుల జోక్యం చేసుకోకపోయినట్లయితే అద్భుతమైన విజయాలు తమ బాటలో ఉండేవి అంటారు.

బి) నిరంతర రాజకీయ జోక్యం వల్ల ఏపనీ సక్రమంగా నెరవేర్చడం తమకు అసాధ్యమైంది అంటారు.

సి) తాము సాధించిన ఘనకార్యాలవల్ల తమకు దక్కవలసిన గౌరవం అవినీతిపరులైన రాజకీయ నాయకులు తన్నుకుపోయారు అని ఆరోపిస్తారు.

డి) తక్కువ సామర్ధ్యం గల ప్రజాసేవకుల జోక్యం వల్ల మంచి సేవలు అందించలేకపోయామంటారు.

30. ప్రస్తుత విధానంలోని సమస్యల నిర్మూలనకు అవసరమైన తక్షణ చర్య.

ఎ) ప్రభుత్వాధికారులలో జవాబుదారీతనం లోపించడం.

బి) రాజకీయనాయకుల అధికారాన్ని అదుపు చేయలేక పోవటం.

సి) స్వీయ పరిరక్షణ ఆదర్శాలపైన అలసత్వం చూపడం.

డి) సామర్ధ్యాన్ని అధికంగా తగ్గించే సంక్లిష్టమైన నియమాలు మరియు పద్ధతులు

www.eenadupratibha.net

31. ఈ క్రింది వానిలో ఏది ప్రస్తుత పద్దతికి, రచయిత చూపిన ముఖ్య పరిష్కారం?

ఎ) రాజకీయ నాయకులు తీసుకునే అన్ని నిర్ణయాలకు జవాబుదారీతను వారి వహించేట్లు చేయడం.

బి) ప్రజాసేవకులను కల్పిస్తున్న ఉన్నత శ్రేణి రక్షణను తప్పనిసరిగా తగ్గించడం.

సి) సామాన్యునికి హక్కుగా ఇచ్చే సమర్ధవంతమైన మరియు స్వచ్ఛమైన పరిపాలనకు తప్పనిసరిగా రక్షణ కల్పించడం.

డి) నియమాలు సరళీకరించడం వల్ల దుర్వినియోగానికి తక్కువ అవకాశం కల్పించడం.

32. క్రింది వానిలో వ్యక్తపరచబడిన ఏ పాలన ఉద్యోగ నిర్వహణకు దానిలో కొనసాగడానికి గల అర్హతను సూచిస్తుంది?

ఎ) కఠినమైన ప్రతిభా పరీక్షల ద్వారా ఉద్యోగాలకు ప్రజాసేవలను ఎంచుకోవడం.

బి) కఠినమైన ప్రతిభా పరీక్షల ద్వారా ఉద్యోగాలకు ప్రజాసేవకులను ఎంచుకోవడం జరగాలి, కానీ మంత్రుల అభిప్రాయాల ఆధారంగా బదిలీ లేక ప్రమోషన్ జరగకూడదు.

సి) ఉత్తమ ప్రభుత్వ సేవకులను ప్రైవేట్లు కంపెనీల వైపు వెళ్ళకుండా నిరుత్సాహపరచి కొనసాగించడం.

డి) సంతృప్తికరమైన ప్రతిభ సేవలో కొనసాగడానికి ఆధారం కావాలి.

33. ''డా॥ అంబేద్కర్ జీవితము మరియు సంఘసేవ'' పేరుగల పుస్తకము వ్రాసినది ఎవరు?

(ఎ)ధనంజయ్ కర్ (బి) శర్మఅరవింద్ (సి) నాయక్ సి.డి. (డి) చంద్రబాబు.బి

34. సిక్కుల ఆఖరి గురువు ఎవరు?

(ఎ) గురుగ్రంధ్ సాహిబ్ (బి) గురుగోవింద్ సింగ్ (సి) గురు అంగద్ (డి) గురుఅమర్ దాస్

35. వందేమాతరమును స్థాపించినది ఎవరు?

(ఎ) మహాత్మాగాంధీ (బి) బాలగంగాధర్ తిలక్ (సి) లాలా లజపతిరాయ్ (డి) బిపిన్ చంద్రపాల్

36. శాతావాహనుల రాజభాష ఏది?

(ఎ)ప్రాకృతం (బి) ఉరుదు (సి) కొంకిణి (డి) సంస్కృతం

37. క్రింది వానిలో మెగస్తనీస్ రాసిన గ్రంధము ఏది?

(ఎ) మెటా మార్ఫోసిస్ (బి) కాఫిన్ టెక్స్ట్ (సి) ఇండికా (డి) ది ఇలియడ్

38. అమృత్‌సర్‌లో జలియన్ వాలాబాగ్ సంఘటన ఏ సంవత్సరంలో చోటు చేసుకున్నది?

(ఎ)1917 (బి) 1918 (సి) 1919 (డి) 1916

39. అఖిల భారత రైతు సభ ఎక్కడ, ఎప్పుడు ఆరంభమైంది?

(ఎ) 1930 కోల్‌కతా (బి) 1932 ముంబాయి (సి) 1935 కాన్పూరు (డి) 1936 లక్నో

www.eenadupratibha.net

40.“మహామన” బిరుదుతో ఎవరిని పిలిచేవారు?

(ఎ) దాదాభాయి నౌరోజీ (బి) గోపాలకృష్ణ గోఖలే (సి) మదనమోహన మాలవీయ (డి) జవహార్‌లాల్ నెహ్రూ

41. ఏ సంవత్సరములో మింటో-మార్లే సంస్కరణలు అమలు పరచబడినవి?

(ఎ) 1907 (బి) 1910 (సి) 1908 (డి) 1909

42.“నవభారత సృష్టికర్తగా” ప్రసిద్ధి పొందినది ఎవరు?

(ఎ) లార్డ్ డల్హౌసీ (బి) లార్డ్ కానింగ్ (సి)లార్డ్ మౌంట్ బాటన్ (డి) లార్డ్ క్లైవ్

43.సింధు నాగరికతలో వర్తకం ఏ పద్ధతిలో పాటించారు?

(ఎ) వస్తు వినిమయ పద్ధతి (బి) ద్రవ్య పద్ధతి (సి) బేరసారాల పద్ధతి (డి) అంగీకార పద్ధతి

44.దేనిని “కర్ణాటక ప్రవేశ ద్వారము” అని కూడా అంటారు?

(ఎ) బెల్గామ్(బి) మైసూరు (సి) బెంగుళూరు(డి) మంగుళూరు ఓడరేవు

45.భారతదేశ అంతర జలమార్గముల సంస్థ ప్రధాన కార్యాలయం ఏ నగరంలో ఉంది?

(ఎ) ముంబాయి (బి) క్రొత్త ఢిల్లీ (సి) నోయిడా (డి) కోల్‌కతా

46.భారతదేశంలో అరటిపండు ఏ రాష్ట్రం అత్యధికంగా పండిస్తుంది?

(ఎ) కేరళ (బి) మహారాష్ట్ర (సి) తమిళనాడు(డి) జార్ఖండ్

47.పొడవైన రిఫ్ట్‌లోయ కలిగిన నది ఏది?

(ఎ) అమెజాన్ (బి) జోర్డాన్ (సి) బేసియస్ (డి) డాన్

48.క్రింది దేశాలలో ఏది ఆస్ట్రలేసియాలో భాగం కాదు?

(ఎ) న్యూజిలాండ్ (బి) టాస్మానియా (సి)న్యూగినీ (డి) ఫిలిప్పీన్స్

49.రేఖాంశములను లెక్కించేది 0 నుండి..............................

ఎ) $180^0$ - దక్షిణ మరియు $180^0$ - ఉత్తరం (బి) $90^0$ - తూర్పు మరియు పడమర

(సి) $180^0$ -తూర్పు మరియు $180^0$ - పడమర (డి) $90^0$ -తూర్పు మరియు $180^0$ - పడమర

50.క్రింది వాటిలో ఏ నేల వ్యవసాయానికి పనికి రాదు?

(ఎ) ఎడారి నేలలు (బి) ఒండ్రుమట్టి నేలలు (సి) నల్లరేగడి నేలలు (డి) కంకర నేలలు

www.eenadupratibha.net

51. ప్రపంచంలోని ఏ దేశంలో అత్యధిక సంఖ్యలో జీవదగ్నిపర్వతాలు ఉన్నాయి?
(ఎ) ఆస్ట్రేలియా (బి)జపాన్ (సి) రష్యా (డి) ఇండోనేషియా

52. భూమి మీద అత్యంత పల్లంలో ఉన్న దేశము ఏది?
(ఎ) బెల్జియం (బి) నెదర్‌లాండ్స్ (సి) మాల్దీవులు (డి) నార్వే

53. జనసాంధ్రత మరియు మొత్తం చదరపు మైళ్ళ విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతి చిన్న దేశం......................
(ఎ) వాటికన్ సిటీ (బి) టువాలు (సి) నౌరు (డి)పాలో

54. క్రింది వానిలో ఇండియాలో రెండవ అత్యంత ఎత్తైన పర్వతం ఏది?
(ఎ) నందాదేవి (బి) అంసోట్ శిఖరం (సి) దొడబెట్ట (డి) గురుశిఖరం

55. భారత రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్, అదుపులోకి తీసుకున్న వ్యక్తుల హక్కులకు పూచికత్తు ఇచ్చింది?
(ఎ) ఆర్టికల్ 22 (బి) ఆర్టికల్ 35 (సి) ఆర్టికల్ 20 (డి) ఆర్టికల్ 42

56. భారతదేశంలో ఏ దశాబ్ధంలో అత్యధిక సంఖ్యలో ప్రధాన మంత్రులను కలిగి వుంది?
(ఎ) 2001-2010 (బి) 1991-2000 (సి)1981-1990 (డి)1971-1980

57. భారత శిక్షాస్మృతిలో లైంగిక వేధింపులు ఏ భాగం క్రిందికి వస్తాయి?
(ఎ) సెక్షన్ 211 (బి) సెక్షన్ 310 (సి)సెక్షన్ 405 (డి) సెక్షన్ 509

58. పంచాయితీలకు రాజ్యాంగ స్థాయిని కల్పించినప్పుడు, భారత ప్రధానమంత్రిగా ఎవరున్నారు?
(ఎ) వి.పి.సింగ్ (బి) పి.వి. నర్సింహారావు (సి) చంద్రశేఖర్ డి) రాజీవ్‌గాంధి

59. మొట్టమొదటి నగరపాలక సంస్థను భారతదేశంలో.................సంవత్సరంలో.....................ప్రాంతంలో స్థాపించబడింది?
(ఎ)1687 కోల్‌కతా (బి) 1687, మద్రాస్ (సి) 1687, ముంబయి (డి)1687, ఢిల్లీ

60. భారత ఆర్థిక సంస్కరణల పితగా పిలవబడుతున్నదెవరు?
(ఎ) ఇందిరాగాంధీ (బి) రాజీవ్ గాంధీ (సి) మన్మోహన్ సింగ్ (డి) జవహర్‌లాల్ నెహ్రూ

61. కేంద్ర-రాష్ట్రాల మద్య సమన్వయం కొరకు శాశ్వత అంతరాష్ట్ర మండలి ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసిన కమీషన్ ఏది?
(ఎ) రాజమన్నార్ (బి) ఆనంద పూర్ సాహిబ్ (సి) సర్కారియా కమీషన్ (డి) పుంచి కమీషన్

www.eenadupratibha.net

62.క్రింది వాటిలో భారత అధికారిక పత్రము ఏది?

(ఎ) ఎల్లోబుక్ (బి) రెడ్ బుక్ (సి) గ్రీన్ పేపర్ (డి) వైట్ పేపర్

63.రాజ్యాంగంలో మన దేశం పేరు ఎలా పేర్కొనబడింది?

(ఎ) ఇండియా (బి) భారత్ (సి) హిందుస్థాన్ (డి) ఇండియా మరియు భారత్

64.క్రింది వానిలో ప్రాధమిక హక్కు కానిది ఏది?

(ఎ) పరపీడన వ్యతిరేక హక్కు (బి) సమాన వేతనం సమాన పని

(సి) మత స్వాతంత్ర్య హక్కు (డి) వాక్స్వాతంత్ర్య హక్కు

65.ప్రాధమిక హక్కుల పట్టిక నుండి ఆస్తిహక్కు (ఆర్టికల్ 31) ను ఏ సవరణలో తొలగించారు?

(ఎ) 44వ సవరణ చట్టం, 1978 (బి) 42వ సవరణ చట్టం, 1970

(సి) 46వ సవరణ చట్టం, 1972 (డి)40వ సవరణ చట్టం, 1987

66.ఏ ప్రకరణం 14 సంవత్సరముల లోపు పిల్లలను పనిలో వినియోగించరాదని నిషేదిస్తున్నది?

(ఎ) ఆర్టికల్ 17 (బి) ఆర్టికల్ 23 (సి) ఆర్టికల్ 33 (డి) ఆర్టికల్ 24

67.మధ్యకాలిక, దీర్ఘకాలిక నిధులకు ఏది ముఖ్య విపణి?

(ఎ)మనీ మార్కెట్ (బి) కేపిటల్ మార్కెట్ (సి) ఫైనాన్షియల్ ఎక్స్చేంజ్ (డి)ఫైనాన్షియల్ మార్కెట్

68.క్రింది వాటిలో టెలికమ్యూనికేషన్ పరిశ్రమను నియంత్రించేది ఏది?

(ఎ) జివోఐ (GOI) (బి) ట్రాయ్ (TRAI) (సి) యుయన్ (UN) (డి) టెలికమ్యూనికేషన్ మంత్రిత్వ శాఖ

69.ఇందిరాగాంధీ మాతృత్వ సహయోగ్ యోజన దేనితో కలిసి ఉంది?

(ఎ) స్త్రీ సాధికారికత (బి) ఆడపిల్లల విద్య (సి) నగరాభివృద్ధి (డి) గ్రామీణాభివృద్ధి

70.దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఏ యోచన ఆదరువు కల్పిస్తున్నది?

(ఎ) ప్రధానమంత్రి జనధన్ యోజన (బి) ఇందిరా ఆవాస్ యోజన (సి) అందరికీ గృహాలు (డి)భారత నిర్మాణ్

71. గ్రామ సురాజ్ అభియాన్‌ను ప్రజల ముంగిటికి తీసుకొని వెళ్ళడాన్ని ప్రారంభించిన రాష్ట్రమేది?

(ఎ) మహారాష్ట్ర (బి) ఆంధ్రప్రదేశ్(సి) మధ్యప్రదేశ్(డి) ఛత్తీస్ గడ్

72.స్వాతంత్ర్యము వచ్చినప్పటి నుండి ఎన్ని జనాభా లెక్కలు సేకరించబడ్డాయి?

(ఎ) 5 (బి) 6 (సి) 7 (డి) 8

www.eenadupratibha.net

73.రేడియోధార్మికత వలన వెలువడు కిరణాలు
(ఎ) X-కిరణాలు (బి) మైక్రో తరంగాలు సి)గామా కిరణాలు (డి)పరాయణ కిరణాలు

74.ఏ నియమాలననుసరించి బాల్‌పెన్ పనిచేస్తుంది?
(ఎ) కేశనాళికేయత మరియు తలతన్యత (బి) గురుత్వ బలాలు
(సి) బాయిల్ నియమము (డి) స్నిగ్ధత

75.భూమి పొరలలో జీవనానికి సహకరించే పై పొర పేరేమిటి?
(ఎ) జీవావరణం (బి) శిలావరణం (సి) జలా వరణం (డి) స్ట్రాటు వరణం

76.మనల్ని వేసవిలో మిక్కిలి వేడిగా ఉండకుండా మరియు శీతా కాలంలో అతి చల్లగా ఉంచకుండా ఉంచేది ట్రోపోస్పియర్ పొర. శాస్త్రవేత్తలు ఈ ప్రభావాన్ని ఏమన్నారు?
(ఎ) హరిత గృహ ప్రభావం (బి) కాల ప్రభావం
(సి) సముద్ర ప్రభావం (డి) సరస్సు ప్రభావం

77.సూర్యుని నుండి వచ్చే సౌరశక్తి భూమికి వెచ్చదనంతో బాటు దృశ్యకాంతి, పరారుణం మరియు..................ఇస్తుంది.
(ఎ) గామా కిరణాలు(బి) అతినీలలో హిత కిరణాలు (సి) మైక్రో తరంగాలు (డి) సన్‌స్పాట్స్

78.క్రింది వానిలో ఏది నీటి ఆవిరితో కూడిన హరిత గృహవాయువు యొక్క భాగం కాదు?
(ఎ) కార్బన్ డై ఆక్సైడ్ (బి) ఓజోన్ (సి) నైట్రోజన్ (డి) మీథేన్

79.క్రింది పట్టికను చదివి సరియైన జవాబు గుర్తించండి:

| List-1 | List-2 |
|---|---|
| (P)జనాభా | (i) ప్రపంచంలో అన్ని పర్యావరణ వ్యవస్థ లలో ఉన్న భూభాగం |
| (Q) సంఘం | (ii) ఒక ప్రాంతంలోని వివిధ జాతులకు సంబంధించిన వ్యక్తుల కలయిక |
| (R) పర్యావరణ వ్యవస్థ | (iii) ఒకే ప్రాంతపు ఒకే రకమైన జాతులకు సంబంధించిన ఒకే రకమైన వ్యక్తుల సమూహం |
| (S) జీవమండలం | (iv) జీవులు మరియు వాటి భౌతిక వాతావరణ విభాగాల మధ్య ఉండేపరస్పర క్రియ |

(ఎ)P-i, Q-iv, R-ii, S-iii (బి)P-iv, Q-ii, R-iii, S-i (సి) P-ii, Q-iii, R-i, S-iv (డి)P-iii, Q-ii, R-iv, S-i

80.నిశ్చితము : భారతదేశం లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఉష్ణమండల వర్షారణ్యాలు త్వరగా అదృశ్యమవుతున్నాయి.
కారణం : ఈ అరణ్యాలకు అసలు విలువ ఇవ్వకపోవడానికి కారణం వీటిలో జీవవైవిధ్యం తక్కువ కావడం.
సరియైన జవాబు
(ఎ) నిశ్చితము మరియు రెండూ సరియైనవి నిశ్చితమునకు కారణం సరియైన వివరణ
(బి) నిశ్చితము మరియు కారణం రెండూ సరియైనవి కానీ నిశ్చితమునకు కారణము సరియైన వివరణ కాదు.
(సి) నిశ్చితము సరియైనది కానీ కారణము సరియైనది కాదు.
(డి) నిశ్చితము మరియు కారణము రెండూ సరియైనవి కాదు.

www.eenadupratibha.net

81. లిచెన్‌ల వల్ల ప్రయోజనం ఏమిటి?

(ఎ) కొయ్య లభించడానికి ఆధారం

(బి) వ్యర్థపు భూముల కొరకు ప్రారంభ వృక్షరాసి

(సి) జల మరియు వాయు కాలుష్యానికి జీవ సూచిక

(డి) వాయు కాలుష్యాన్ని నిరోధించడం.

82. హైడ్రోసీర్‌లోని మొక్కల సరియైన క్రమము

(ఎ) ఓక్-లాంటన-ఓల్‌వాక్స్-హైడ్రిల్లా-పిస్టియా-సిర్పస్

(బి) ఓల్‌వాక్స్-హైడ్రిల్లా-పిస్టియా-సిర్పస్-లాంటన-ఓక్

(సి) ఓక్-లాంటన-సిర్పస్-పిస్టియా-హైడ్రిలా-ఓల్ వాక్స్

(డి) పిస్టియా-ఓల్‌వాక్స్-సిర్పస్-హైడ్రిల్లా-ఓక్-లాంటన

83. నిశ్చితము : పర్యావరణ వ్యవస్థలో ఆహారపు గొలుసులు పరస్పరం అనుసంధానమైన సమూహాన్ని ఆహారపు వల అంటారు.

కారణం : ఆహారపు వలలో గద్దలాంటి జంతువు భాగం కాదు.

(ఎ) నిశ్చితము మరియు కారణం రెండూ సరియైనవి, నిశ్చితమునకు కారణం సరియైన వివరణ

(బి) నిశ్చితము మరియు కారణం రెండూ సరియైనవి కానీ నిశ్చితమునకు కారణము సరియైన వివరణ కాదు.

(సి) నిశ్చితము సరియైనది కానీ కారణము సరియైనది కాదు.

(డి) నిశ్చితము మరియు కారణము రెండూ సరియైనవి కాదు.

84. విద్యుత్ వలయంలో విద్యుత్తును నియంత్రించే పరికరం ఏది?

(ఎ) కెపాసిటర్ (బి) నిరోధకం (సి) ఇన్వర్టర్ (డి) ఫ్యూజ్

85. నేఫ్తలిన్‌కు ప్రధాన మూలం ఏది?

(ఎ) మాత్ బాల్స్ (బి) మాత్ ఫ్లేక్స్ (సి) టార్ క్యాంఫర్ (డి)కోల్‌టార్

86. ఎథాలజీ అంటే ఏమిటి?

(ఎ) జంతువుల ప్రవర్తన అధ్యయం (బి) వృక్షరాసుల అధ్యయనం

(సి) కీటకాల అధ్యయనం డి)శిలాజాల అధ్యయనం

87. రక్తం ఏ రకపు కణజాలం?

(ఎ)ఉపకళా (బి) పునరుత్పత్తి (సి) బంధన (డి) కండరములు

88. బాక్టీరియా కణములో ఉండే మైటోకాండ్రియాల సంఖ్య

(ఎ)ఒకటి (బి) సున్నా (సి) రెండు (డి)నాలుగు

www.eenadupratibha.net

89.ఆమ్లాలో ఏ ఆమ్లమును రాజు అంటారు?
(ఎ) హైడ్రోక్లోరిక్ ఆమ్లము (బి) సిట్రిక్ ఆమ్లము (సి) సల్ఫ్యూరిక్ ఆమ్లము (డి) అసిటిక్ ఆమ్లము

90.నీటిశుద్ధిలో అతినీల లోహిత కిరణాలను ఏ ప్రయోజనం ఆశించి వాడతారు?
(ఎ) స్వేధనం (బి)కాలుష్యం (సి) క్రిమి సంహారిణి (డి) సంక్షేపణం

91. క్రింది వానిలో ఎలుకల సంహరణకు ఉపయోగించేది ఏది?
(ఎ) జింక్ సల్ఫేట్ (బి) జింక్ ఫాస్ఫైడ్ (సి) జింక్ నైట్రేట్ (డి) జింక్ ఆక్సైడ్

92.సిరాను తొలగించేందుకు వాడే ఆమ్లము ఏది?
(ఎ) అసిటిక్ ఆమ్లము (బి) ఆక్సాలిక్ ఆమ్లము (సి) మెలోనిక్ ఆమ్లము (డి) ఫార్మిక్ ఆమ్లము

93.క్లోరోఫామ్ యొక్క అనుభావిక ఫార్ములా.............
(ఎ)$CH_3Cl_3$ (బి) $CH_2Cl_3$ (సి)$CH_2Cl_2$ (డి) $CHCl_3$

94.ఒక పాచికపై 1నుండి 6 అంకెలు వేయబడినది. ముఖములు 5మరియు6 ఎదురుగాను, 2మరియు 4 ఎదురెదురుగాను ఉన్నచో
(ఎ) ముఖము 5, ముఖములు 2 మరియు 4లకు ప్రక్క ప్రక్కగా నుండును
(బి) ముఖము 1, ముఖములు 3 మరియు 6 లకు ప్రక్క ప్రక్కగా ఉండును
(సి) ముఖము 5, ముఖములు 3 మరియు 1 లకు ప్రక్క ప్రక్కగా ఉండును.
(డి) ముఖము 3, ముఖములు 5 మరియు 1 లకు ప్రక్క ప్రక్కగా ఉండును.

95.ఒక చిత్రమును 8.5 అంగు॥ x 11 అంగు॥ గల పేపరు మీద కాపీ చేయబడినది. అన్ని ప్రక్కలా మార్జిన్ 1.5 అం॥ విడిచి వేయగా ఆ చిత్రం ఆక్రమించు వైశాల్యం ఎంత?
(ఎ) 44 చ॥అం (బి) 77 చ॥ అం (సి) 72 చ॥ అం (డి) 54 చ॥ అం

96.దక్షిణ-పడమర దిశ తూర్పుగాను, ఉత్తర పడమర దిశ దక్షిణ దిశగాను మారితే తూర్పు దిశ ఏ దిక్కుకు మారుతుంది?
(ఎ) ఉత్తర పడమర (బి) దక్షిణ పడమర (సి) దక్షిణ తూర్పు (డి) పడమర

97.ప్రస్తుతము సీత వయస్సు ఆమె తండ్రి వయస్సుతో సగము. 20 సంవత్సరములు క్రితము ఆమె వయస్సు ఆమె తండ్రి వయస్సులో పావు వంతు అయిన 10 సంవత్సరముల తరువాత సీత వయస్సు ఎంత ఉండును?
(ఎ) 40 సం॥ (బి) 30 సం॥ (సి) 50 సం॥ (డి) 45 సం॥

98.రాహుల్ తల్లి మోనికా తండ్రి యొక్క ఒక్కగానొక్క కూతురు. మోనికా భర్త రాహుల్‌కి ఏమవుతాడు?
(ఎ) తండ్రి (బి) పినతండ్రి (సి) తాత (డి) సోదరుడు

www.eenadupratibha.net

99.ఒక చతురస్రములో ప్రతి భుజము కొలత 10శాతం పెరిగితే ఆ చతురస్ర వైశాల్యంలో వచ్చు మార్పు శాతము ఎంత?

(ఎ) 21 (బి) 10 (సి) 20 (డి) 25

100.వరుస క్రమంలో ఉన్న అయిదు బేసి సంఖ్యల సరాసరి 61 అయితే వాటిలో కనిష్ఠ సంఖ్య ఎంత?

(ఎ) 57 (బి)63 (సి)55 (డి) 59

101. A మరియు B ల మొత్తం వయస్సు B మరియు C మొత్తం వయసుకంటే 8 సంవత్సరములు ఎక్కువ అయితే A కంటే C ఎన్ని సంవత్సరములు చిన్న?

(ఎ) 8 (బి)6 (సి)4 (డి) 5

102.తండ్రి కొడుకుతో ఇలా అన్నాడు "ఇప్పుడు నీ వయస్సు ఎంతో నీవు పుట్టినప్పుడు నా వయస్సంత ఉండేది" తండ్రి ప్రస్తుత వయస్సు 38 సంవత్సరములు అయిన కొడుకు వయస్సు 5 సంవత్సరముల క్రితం

(ఎ) 14 (బి) 33 (సి) 19 (డి) 38

103. అలీనోద్యమ సమావేశానికి సంబంధించిన సరైన సమచారరం గుర్తించండి:

(i) అలీనోద్యమ 17వ సదస్సు వెనిజులాలలో జరిగినది

(ii) సదస్సుకు నికోలస్ మదురో అధ్యక్షత వహించారు

(iii)భారత దేశానికి ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారి ప్రాతినిధ్యం వహించారు

(iv) సదస్సుకు భారత ప్రధాని నరేంద్ర మోడి ముఖ్య అతిధి

(ఎ) i మరియు ii సరైనవి (బి) i,ii,iii సరైనవి (సి) i మాత్రమే సరైనది (డి) అన్ని సరైనవి

104.ఇటీవల వార్తలలో వినిపించిన 'అలెప్పో' అను ప్రదేశం కలదేశం:

(ఎ) ఇరాక్ (బి) లెబనాన్ (సి) సిరయా (డి)ఇజ్రాయల్

105.జి.ఎస్.టి.కి సంబంధించి సరైనది కానిది

(ఎ) జి.ఎస్.టి 2017 జులై 1 నుండి అమలులోకి వచ్చినది

(బి) జి.ఎస్.టి. కౌన్సిల్‌కు ప్రధానమంత్రి ఛైర్మన్

(సి) రాజ్యాంగంలో 279-ఎ నిబంధన ద్వారా జి.ఎస్.టి.కౌన్సిల్ ఏర్పడినది

(డి) 101వ రాజ్యాంగ సవరణ ద్వారా 279-ఎ నిబంధన రాజ్యాంగంలో చేర్చబడినది.

106.ఫిడేల్ కాస్ట్రో గురించి క్రింది స్టేట్‌మెంట్స్‌లో సరికానిది

(ఎ) క్యూబాలో కాస్ట్రో బటిస్టా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడాడు

(బి) క్యూబాలో అతడి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడినది

(సి) 1959 నుండి 2008 వరకు క్యూబా అధ్యక్షుడు, ప్రధానమంత్రిగా పనిచేశాడు

(డి) 1983లో అలీనోద్యమ ఛైర్మన్‌గా ఎన్నికయ్యాడు

www.eenadupratibha.net

107. ఒడిషా నుండి అగ్ని-5 క్షిపణిని విజయవంతంగా ప్రయోగించిన రోజు?

(ఎ) 2016 డిసెంబర్ 16 (బి) 2016 డిసెంబర్ 22

(సి) 2016 డిసెంబర్ 26 (డి) 2016 డిసెంబర్ 28

108. 2017 ఫిబ్రవరి, మార్చినెలలో అసెంబ్లీ ఎన్నికలు జరిగిన రాష్ట్రాలు?

(ఎ) యు.పి., పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, త్రిపుర

(బి) యు.పి., పంజాబ్, గోవా, జార్ఖండ్, త్రిపుర

(సి) యు.పి., పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్, మణిపూర్

(డి) యు.పి., పంజాబ్, ఒడిషా, ఉత్తరాఖండ్, మణిపూర్

109. భారత ప్రభుత్వం 'HRIDAY' పథకంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని ఏ పట్టణాన్ని ఎంపిక చేసినది?

(ఎ) విశాఖపట్టణం (బి) తిరుపతి (సి) రాజమండ్రి (డి) అమరావతి

110. 2017 జూన్‌లో నేపాల్ దేశ నూతన ప్రధానమంత్రిగా నియమించబడిన వారు?

(ఎ) పి.కె.దాహల్ (బి) కె.పి.ఓలి

(సి) ప్రచండ (డి) షేర్ బహదూర్ దేవ్‌బా

111. జి-20 దేశాల శిఖరాగ్ర సభ 2016కు అతిధ్యమిచ్చిన నగరం

(ఎ) బీజింగ్ (బి) నాన్‌జింగ్ (సి) హాంగ్ ఝా (డి) షాంగై

112. తిరుపతిలో 104వ ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ ప్రధానమంత్రిచే ఎప్పుడు ప్రారంభించబడినది?

(ఎ) 2017 జనవరి 2 (బి) 2017 జనవరి 3 (సి) 2017 జనవరి 4 (డి) 2017 జనవరి 5

113. డోంజా ఇటీవల వార్తలలో ఉండటానికి కారణం?

(ఎ) ఒడిషాలో అది ఒక సాంప్రదాయ జానపద నృత్యం

(బి) భారతదేశ ఈశాన్య ప్రాంతంలో నివసించే ఒక ప్రాచీన తెగ

(సి) సచిన్ తెండూల్కర్ దత్తత తీసుకున్న గ్రామం

(డి) కేంద్ర ప్రభుత్వంచే రూపొందించబడిన ఒక యాప్

114. ఓ జోన్ పొరను కరిగించే పదార్థాలను విడుదల చేయుటను తగ్గించుటకు అనుసరించవలసిన నియంత్రణ, విధి విధానాల గురించి విశ్వ అంగీకారంను తీసుకున్నది:

(ఎ) వియన్నా కన్వెన్షన్ (బి) రియో డీజెనీరియో సమావేశం

(సి) మాంట్రియల్ ప్రోటోకాల్ (డి) క్యోటో ప్రోటోకాల్

www.eenadupratibha.net

115. మారుతున్న వాతావరణ ప్రభావం నుండి వ్యవసాయ మరియు ఆహార రక్షణ పొందుటకు అవకాశమున్న ప్రత్యామ్నాయము.

(ఎ) ఆర్థికేతర మార్గాల ద్వారా ఉత్పాదకతల పరస్పర మార్పిడి ద్వారా ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకొనుట.

(బి) వ్యాధి నిరోధికత మరియు కరువు నిరోధికత కల్గిన పంట రకాల విస్తరణకు వినియోగించడం.

(సి) వృధా భూములను వ్యవసాయం క్రిందకు తెచ్చుట ద్వారా పంట వైశాల్యం పెంపొందించడం.

(డి) ఆహార ధాన్యాల పంటలను ప్రత్నామ్నాయ పంటలలో మార్పిడి చేయుట.

116. భారత పాలదేశిక జలాలలో విదేశీ పడవలు చేపలు పట్టుటను నియంత్రించుటకు భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టము:

(ఎ) MPEDA Act-1972

(బి) EEZ Act -1976

(సి) మారిటైమ్ జోన్స్ ఆఫ్ ఇండియా చట్టము - 1980

(డి) జీవ వైవిధ్య చట్టము - 2002

117. పర్యావరణంపై విశ్వ వాతావరణ మార్పు ప్రభావం:

(i) హిమానీ నదులు క్షీణించండం.

(ii) సరస్సులు మరియు నదులపై మంచు కరిగిపోవడం

(iii) మొక్కల మరియు జంతువుల పరిధులు మారిపోవడం

(iv) వృక్షాలు త్వరగా పుష్పించడం.

(ఎ) i మరియు ii సరియైనవి

(బి) i,ii మరియు iv సరియైనవి

(సి) i,ii, iii మరియు iv సరియైనవి

(డి) అన్నీ సరైనవి.

118. జీవ ఇంధనము తయారీలో ఉపయోగించే ఇంధనాలను సంగ్రహించుటకు ఉపయోగించే మిడి పదార్థాలను అందించేవి:

(ఎ) చెరకు, బీట్ షుగర్ మరియు పండ్ల నుండి లభించే చక్కెరలు

(బి) గోధుమ, వరి, బంగాళా దుంపలు మరియు చిలకడ దుంపల నుండి లభించే పిండి పదార్థాలు

(సి) వరిగడ్డి, బగస్సి, కలప మరియు ఇంధన పంటల నుండి వచ్చే లిగ్నో సెల్యూలోజ్‌లు

(డి) పైవన్నియు

www.eenadupratibha.net

119. క్రింది వాటిలో సరిగా జతపరచనది :

(ఎ) రాజారామోహన్ రాయ్ - బ్రహ్మసమాజ్ (బి)స్వామిదయానంద -ఆర్యసమాజ్

(సి) అనిబి సెంట్ - దివ్యజ్ఞాన సమాజం (డి) ఆత్మారాం పాండురంగ-సత్యశోధక్ సమాజ్

120. మహారాష్ట్రలో మహిళ హక్కులను అభివృద్ధి పరచుటలో ముఖ్య పాత్ర వహించినవారు

(ఎ) తారాబాయి (బి) కస్తూరి బాయి (సి) ఝాన్సీ లక్ష్మీబాయి (డి) సావిత్రిభాయ్ పూలే

121. క్రింది వారిలో ఎవరిని 'కవిరాజ' అని పిలిచేవారు

(ఎ) కుమార గుప్త I (బి) చంద్రగుప్త (సి) చంద్రగుప్త విక్రమాదిత్య (డి) సముద్రగుప్త

122. ఆగ్రానగర్ స్థాపకుడు

(ఎ) ఫిరోజ్ తుగ్లక్ (బి) మహమ్మద్-బిన్-తుగ్లక్ (సి) అల్లా-ఉద్దీన్-ఖిల్జీ (డి) సికందర్ లోడి

123.'కుకా' ఉద్యమం జరిగిన స్థలం

(ఎ) ఉత్తర ప్రదేశ్ (బి) మలబార్ (సి) బీహార్ (డి) పంజాబ్

124. "మై ఇండియన్ ఇయర్స్" పుస్తక రచయిత

(ఎ) లార్డ్ హార్డింజ్ (బి) మైఖేల్ ఓడయ్యార్ (సి) లార్డ్ కర్జన్ (డి) లార్డ్ వావెల్

125.క్రింది వాటిలో వేటిని 'అవపార ద్వీపం' అని పిలుస్తారు?

(ఎ) ఫాల్డ్ పర్వతాలు (బి) ముడత పర్వతాలు (సి) అధో పర్వతాలు (డి) బ్లాక్ పర్వతాలు

126. క్రిందివాటిలో ఏ నది దక్కన్ పీఠభూమిని ఉత్తర భాతర దేశం నుండి విభజిస్తుంది.

(ఎ) చంబల్ (బి) కృష్ణా (సి) గోదావరి (డి) నర్మద

127. ఉత్తర భారతదేశంలో కాలువల వ్యవసాయం ఎక్కువగా జరగడానికి కారణం

(ఎ) రంధ్రాన్విత నేలలు (బి) భూమిలోపల నీరు ఎక్కువగా ఉండడం

(సి) జీవ నదులు కాలువలకు ఆధారితంగా ఉండటం (డి) జనసాంద్రత అధికంగా ఉండడం

www.eenadupratibha.net

128. ఓబ్రా అనునది

(ఎ) రాజస్థాన్‌లో రాగి ప్రాజెక్టు (బి) యు.పి.లో సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్

(సి) కల్పకంలోని అణు పవర్ ప్లాంట్ (డి) యు.పి.లోని హైడ్రో ఎలక్ట్రికల్ ప్రాజెక్ట్

129. అన్ని సాధారణ ఎన్నికలలో ఒకే గుర్తుపై పోటీచేసిన రాజకీయ పార్టీ ఏది:

(ఎ) కాంగ్రెస్ (బి) భారతీయ జనతాపార్టీ (సి) సి.పి.ఐ (డి) సి.పి.ఐ.(ఎం)

130.రాజ్యాంగంలో 1వ నిబంధన ప్రకారం భారతదేశం

(ఎ)ఒక సమాఖ్య రాజ్యం (బి)ఒక అర్థ-సమాఖ్య రాజ్యం

(సి) యూనియన్ ఆఫ్ స్టేట్స్ (రాష్ట్రాల యూనియన్) (డి) ఏక కేంద్ర లక్షణాలుగల సమాఖ్య రాజ్యం

131. రాజ్యాంగంలో 164వ నిబంధన ప్రకారం, క్రింది ఏ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ మంత్రి తప్పనిసరిగా ఉండాలి!

(ఎ) హిమాచల్ ప్రదేశ్ (బి) మధ్యప్రదేశ్ (సి) రాజస్తాన్ (డి) ఆంధ్రప్రదేశ్

132. ఎన్నవ రాజ్యాంగ సవరణ విద్యాహక్కును ప్రాథమిక హక్కుగా చేర్చినది?

(ఎ) 84వ సవరణ (బి) 85వ సవరణ (సి) 86వ సవరణ (డి) 87వ సవరణ

133. క్రింది వాటిలో ఏ అంశాన్ని మానవ అభివృద్ధి సూచికలో పరిగణనలోకి తీసుకొనబడదు?

(ఎ) జీవన కాల సగటు ఆయు ప్రమాణం (బి) పాఠశాలకు వెళ్ళిన సంవత్సరాలు

(సి) ప్రాథమిక ఆస్తులపై యాజమాన్య హక్కులు (డి) తలసరి ఆదాయం

134. భారతదేశంలో ప్రత్యేక ఆర్థిక మండళ్ళు (సెజ్‌లు) ఏర్పాటు చేసిన సంవత్సరం

(ఎ) 2002 ఫిబ్రవరి 10 (బి) 2005 ఫిబ్రవరి 10

(సి) 2006 ఫిబ్రవరి 10 (డి) 2007 ఫిబ్రవరి 10

135. 14వ ఆర్థిక సంఘం సిఫార్సుల ప్రకారం కేంద్ర పన్నులలో రాష్ట్రాల వాటా శాతం ఎంత?

(ఎ) 32.5శాతం (బి) 36శాతం (సి) 38శాతం (డి) 42శాతం

www.eenadupratibha.net

136. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రారంభించటానికి తక్షణ కారణం?

(ఎ) చెల్లింపులు సమతూక సంక్షోభం (బి) సాధారణ ఆర్థిక సంక్షోభం

(సి) ప్రభుత్వం రంగంలో సంక్షోభం (డి) ఉత్పత్తిలో సంక్షోభం

137. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీగా ఎంపికైన నగరానికి ప్రతి సంవత్సరం ఎంత కేటాయిస్తుంది?

(ఎ) 52 కోట్లు (బి) 100కోట్లు (సి) 150కోట్లు (డి) 200కోట్లు

138. 1977 పారిశ్రామిక విధానం దేనిపై దృష్టి కేంద్రీకరించినది?

(ఎ) భారీ పరిశ్రమలు (బి) చిన్నతరహా, గ్రామీణా పరిశ్రమలు

(సి) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (డి) ఖనిజ రంగం

ఈ క్రింది వ్యాసాన్ని చదివి 139 నుండి 141 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి:

మర్ధన ఒత్తిడిని తగ్గించే ఒక సహజ కారకం. చారిత్రకంగా చూస్తే వాస్తవంగా ప్రతి సంస్కృతిలోను నొప్పులను, బాధలను బిగిసిన కండరాలు సడలించడానికి శరీరము మరియు మనస్సు ప్రశాంతత పొందడానికి మర్ధన ఉపకరించింది. అనేక రకాల మర్ధనలు ఉన్నప్పటికీ, వాటిలో ఎక్కువ ప్రసిద్ధి చెందినవి ఓరియంటల్ మర్ధన మరియు స్వీడిష్ మర్ధనలు, ఈ రెండింటి మధ్యలో ప్రధాన భేదం - స్వీడిష్ మర్ధనలో కొన్ని స్ట్రోకులు శరీరానికి విశ్రాంతి కలిగించేవి కాకుండా ఉత్తేజాన్నిచ్చేవిగా రూపకల్పన చేశారు. మర్ధన వల్ల ప్రయోజనం పొందిన అనేక మంది కూడా దురదృష్టవశాత్తూ మళ్ళీ ప్రయత్నించకుండా ఇదేదో క్రీడాకారులకు అందించే ప్రత్యేక చికిత్సగానో లేదా అంగవైకల్యం కలిగిన లేదా ఆడంబరమైన కోరికలను తృప్తి పరచుకొనే వారికో సంబంధించినదిగా కొట్టిపారవేస్తున్నారు. ఈ విధంగా ఆలోచిస్తే, మీరు కొన్ని ఆనందాలకు దూరం కావాలసి వస్తుంది. మర్ధన చేయడం ఎవరైనా నేర్చుకోవచ్చు. ఇది సున్నితమైన జాగ్రత్త నిండిన మానవ స్పర్శ. మర్ధన వృత్తిలో ఆరితేరిన వారు నైపుణ్యం మరియు వారి అనుభవం ప్రయోజనాన్ని అందిస్తున్నారు. వారు శరీర నిర్మాణ శాస్త్రము మరియు మానసిక శాస్త్రములో శిక్షణ తీసుకున్నట్లయితే, శరీర దుర్వినియోగం వల్ల కలిగే బిగిసిన కండరాలు లేదా ఆకస్మిక చైతన్యం పొందిన కండరాలను సులభంగా గుర్తించగలరు. సాధారణంగా అనుభవజ్ఞులైన వృత్తి నిపుణులు వివిధ రకాల శరీరాల అవసరాలను అర్థం చేసుకుని ఒక వ్యక్తికి ఉపకరించే "స్ట్రోక్స్"ని ఎంచుకోగలడు. ఒక గంటసేపు ఉండే "సెషన్" లో మర్ధనను క్రమంగా వత్తిడి పెంచుతూ మళ్ళీ తగ్గిస్తుంటారు.

www.eenadupratibha.net

139. ఆక్యుపంక్చర్‌లో కలిగే ఉత్తేజానికి సమానమైన ఉత్తేజం కలిగించే మర్దన ఏది?

(ఎ) స్వీడిష్ మర్థన (బి) ఓరియంటల్ మర్థన

(సి) థాయి మర్థన (డి) లోతు కణజాల మర్థన

140. ఈ క్రింది ఏ వాక్యం సరిఅయినది కాదు?

(ఎ) స్వీడిష్ మర్థన క్రీడాకారులకు మాత్రమే ఉపయోగించే చికిత్సగా తప్పుగా వ్యాఖ్యానించారు.

(బి) స్వీడిష్ మర్థన అంగవికలురకు మాత్రమే ఉపయోగించే చికిత్సగా తప్పుగా వ్యాఖ్యానించారు.

(సి) ఓరియంటల్ మర్థన క్రీడాకారులకు మాత్రమే ఉపయోగించే ప్రత్యేక చికిత్సగా తప్పుగా వ్యాఖ్యానించారు.

(డి) స్వీడిష్ మర్థన ఆడంబరమైన ఆనందాన్ని పొందే వారికోసం ఉపయోగించే దానిగా తప్పుగా వ్యాఖ్యానించారు.

141. మానవశరీరం దుర్వినియోగం............................కు దారితీస్తుంది.

(ఎ) కండరాల ఒత్తిడి (బి) తొలగిన కీళ్లు

(సి) శారీరక నొప్పి (డి) కండరాల బిగింపు

142. నాయకత్వము ప్రజలను ధనార్జన వైపు కాకుండా పనివైపు ప్రేరేపిస్తుంది అను వ్యాఖ్య ఏ నమూనాకు సంబంధించినది?

(ఎ) నిరంకుశత్వ నమూనా (బి) మద్దతు నమూనా

(సి) నిర్బంధ నమూనా (డి) కళాశాల నమూనా

143. నిర్వాహకుల యొక్క మూడు ఇంటర్ పర్సనల్ పాత్రలు ఏవి?

(ఎ) తలమనిషి, నాయకుడు, అనుసంధానకర్త

(బి) ప్రతినిధి, నాయకుడు, సమన్వయకర్త

(సి) సంచాలకుడు, సమన్వయకర్త, డిసిమినేటర్స్

(డి) ప్రసారకుడు, ఆర్గనైజెర్, ప్రతినిధి

144. క్రింది వానిలో ఏవి ప్రచారానికి మార్గం కాదు?

(ఎ) మాట్లాడడం, వినడం (బి) వ్రాయడం, చదవడం

(సి) ఊహించుకోవడం, పరిశీలించడం (డి) ఆలోచించడం, పనిచెయ్యటం

www.eenadupratibha.net

145. సంభాషణ ధ్వనులను అధ్యయనము మరియు వర్గీకరించే శాస్త్రము పేరు ఏమి?

(ఎ) వర్ణ నిర్మాణ శాస్త్రం (బి) ధ్వని శాస్త్రం (సి) పద నిర్మాణ శాస్త్రము (డి) వ్యవహార జ్ఞానం

146. 'ఎన్ఎల్పి' అనగా ఏమి?

(ఎ) న్యూరో లింగ్విష్టిక్ ప్రోగ్రామింగ్ (బి) న్యూరో ల్యాంగ్వేజ్ ప్రాససింగ్

(సి) న్యూ ల్యాంగ్వేజ్ ప్రాససింగ్ (డి) న్యాచురల్ లింగ్విష్టిక్ ప్రోగ్రామింగ్

147. క్రింది వానిని జతపరచుము

(1) నేరేటివ్ మినిట్స్

(2) కమిటీ లే అవుట్

(3) యు-ఆకారపు లే అవుట్

(4) సమావేశం

(5) గ్రూపులు

(P) సాంప్రదాయం

(Q) నిర్దేశించిన లక్ష్యం

(R) అసంపూర్తితో కూడిన సర్దుబాట్లు

(S) వ్యక్తి సూచించిన రికార్డు

(T) ప్రతీ ఒక్కరికి అందరూ కనబడడం

(ఎ) 1-P, 2-Q, 3-S, 4-T, 5-R (బి)1-Q, 2-R, 3-S, 4-P, 5-T

(సి) 1-R, 2-S, 3-T, 4-P, 5-Q (డి)1-S, 2-P, 3-T, 4-Q, 5-R

148. ఒక వ్యక్తి యొక్క జ్ఞాన సంబంధ భావోద్వేగ స్థితిని ఏమని పిలుస్తారు

(ఎ) గ్లాసో ఫోబియా (బి) ప్రోక్సమిక్స్ (సి) మృత్యుభయం (డి) స్టేజ్ ఫోబియా

149. నీ కంటే క్రింది స్థాయి ఉద్యోగి ఒక తుది నివేదికను తయారుచేసి త్వరగా నీకు అందించిన దానిలో నీకు కొన్ని భేదాభిప్రాయాలు ఉన్నాయి. అయితే నీ క్రింది స్థాయి ఉద్యోగి నివేదికలోని సమాచారానికి సరియైనదని సమర్థిస్తే క్రింది వానిలో ఏది సరిపోయిన విధానం.

(ఎ) క్రింది స్థాయి ఉద్యోగి చెప్పినది తప్పు అని ఒప్పించడం

(బి) సహ ఉద్యోగికి ఫలితాన్ని పునరాలోచన చేయమని చెప్పడం

(సి) నీ అంతటనీవే నివేదికను పునశ్చరణ చేయడం

(డి) సహ ఉద్యోగికి తప్పులను సమర్థించ వద్దని చెప్పడం

150. 2017 ఫిబ్రవరి 27న ఏ చిత్రం ఉత్తమ చిత్రంగా ఆస్కార్ అవార్డు పొందినది:

(ఎ) ది సేల్స్ మేన్ (బి) మేన్చెస్టర్ బై ద సీ

(సి) లాలా ల్యాండ్ (డి) మూన్ లైట్

www.eenadupratibha.net

# NTR VIDYONNATHI -2017 SET-1 ( E.M & T.M )

## FINAL KEY

| Q No | Answer |
|---|---|
| 1 | B |
| 2 | A |
| 3 | D |
| 4 | B |
| 5 | C |
| 6 | B |
| 7 | D |
| 8 | D |
| 9 | B |
| 10 | D |
| 11 | C |
| 12 | B |
| 13 | D |
| 14 | C |
| 15 | B |
| 16 | A |
| 17 | D |
| 18 | B |
| 19 | C |
| 20 | D |
| 21 | B |
| 22 | A |
| 23 | D |
| 24 | A,B |
| 25 | C |
| 26 | A |
| 27 | D |
| 28 | B |
| 29 | B |
| 30 | A |
| 31 | B |
| 32 | D |
| 33 | A |
| 34 | B |
| 35 | D |
| 36 | A |
| 37 | C |
| 38 | C |
| 39 | D |
| 40 | C |

| Q No | Answer |
|---|---|
| 41 | D |
| 42 | A |
| 43 | A |
| 44 | D |
| 45 | C |
| 46 | C |
| 47 | B |
| 48 | D |
| 49 | C |
| 50 | A |
| 51 | D |
| 52 | C |
| 53 | A |
| 54 | A |
| 55 | A |
| 56 | B |
| 57 | D |
| 58 | B |
| 59 | B |
| 60 | C |
| 61 | C |
| 62 | D |
| 63 | D |
| 64 | B |
| 65 | A |
| 66 | D |
| 67 | B |
| 68 | B |
| 69 | A |
| 70 | B |
| 71 | D |
| 72 | C |
| 73 | C |
| 74 | B |
| 75 | A |
| 76 | A |
| 77 | B |
| 78 | C |
| 79 | C |
| 80 | C |

| Q No | Answer |
|---|---|
| 81 | C |
| 82 | B |
| 83 | C |
| 84 | D |
| 85 | D |
| 86 | A |
| 87 | C |
| 88 | B |
| 89 | C |
| 90 | C |
| 91 | B |
| 92 | B |
| 93 | D |
| 94 | A,C |
| 95 | A |
| 96 | A |
| 97 | A |
| 98 | A |
| 99 | A |
| 100 | A |
| 101 | A |
| 102 | A |
| 103 | B |
| 104 | C |
| 105 | B |
| 106 | D |
| 107 | C |
| 108 | C |
| 109 | D |
| 110 | D |
| 111 | C |
| 112 | B |
| 113 | C |
| 114 | C |
| 115 | B |
| 116 | C |
| 117 | D |
| 118 | D |
| 119 | D |
| 120 | D |

| Q No | Answer |
|---|---|
| 121 | D |
| 122 | D |
| 123 | D |
| 124 | A |
| 125 | B |
| 126 | D |
| 127 | C |
| 128 | B |
| 129 | C |
| 130 | C |
| 131 | B |
| 132 | C |
| 133 | C |
| 134 | C |
| 135 | D |
| 136 | A |
| 137 | B |
| 138 | B |
| 139 | A |
| 140 | C |
| 141 | D |
| 142 | C |
| 143 | A |
| 144 | C |
| 145 | B |
| 146 | A |
| 147 | D |
| 148 | C |
| 149 | B |
| 150 | D |

www.eenadupratibha.net